www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
24 అక్టోబర్ 2025
సంపుటి:3 సంచిక: 296

# విశాల భారతి
తెలుగు దినపత్రిక



## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

- సీఎం అధ్యక్షత మంత్రివర్గ సమావేశం
- రాష్ట్రంలో త్వరలో పంచాయతీ ఎన్నికలు
- సర్పంచ్‌లుగా పోటీ చేసే వారికి శుభవార్త

02



# ప్రకృతిపై రియల్ గొడ్డలి

## ప్రకృతి సంపదను నాశనం చేస్తున్న రియల్ వ్యాపారులు

- ఆహ్లాదకరమైన కొండలు, గుట్టలు నెలమట్టం
- చెరువులను, లోయలను పూడ్చివేస్తున్న వైనం
- రెవెన్యూ, మైనింగ్ అధికారులు మౌనం
- అధికార పార్టీ నేతల హస్తమున్నట్లు ప్రచారం
- పట్టా భూమైతే పర్యావరణ అనుమతులు అవసరం లేదా..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అందమైన ప్రకృతిని నాశనం చేసే హక్కు ఎవ్వరికి లేదు. పర్యవరణ చట్టం ప్రకారం అటవీ సంపదను, కొండలు, గుట్టలు, చెరువులను, లోయలను విచ్ఛిన్నం చేస్తే న్యాయ స్థానాలు సీరియస్‌గా ఉన్నాయి. ఇటీవల కాలంలో శేరిలింగంపల్లి మండల పరిధిలోని హెచ్ సీయూ భూముల్లోనున్న అటవీ సంపదను కాపాడాలని ప్రభుత్వంపై స్వచ్ఛంధ సంస్థలు కోర్టుకెక్కి రచ్చ చేశాయి. రాష్ట్రంలో ఎక్కడ అటవీ సంపదను ధ్వంసం చేసిన అదే స్థాయిలో చర్యలుండాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్టు మండలాల సరిహద్దు ప్రాంతంలోని అటవీ సంపదను రియల్ వ్యాపారులు ధ్వంసం చేస్తున్నారు. గతేడాది నుంచి ఆహ్లాదకరమైన పర్యవరణ మొత్తాన్ని వ్యాపారం కోసం నాశనం చేస్తున్న సంబంధిత అధికారులు కండ్లు మూసుకొని చూస్తున్నారు. ఆ రియల్ వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై ఆ వ్యవహారం గాలీకి వదిలేసినట్లు తెలుస్తోంది. పట్టా భూములైతే పర్యవరణం అనుమతులు లేకుండా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇదే పద్ధతి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తే పట్టా భూముల్లోనున్న కొండలు, గుట్టలను నెలమట్టం చేసుకొని రైతులు సాగు చేసుకుంటారు. కానీ కొంతమందికి మాత్రమే చట్టాన్ని అమలు చేస్తూ... మరికొంత మందికి చూట్టంగా మారిపోతే ఏలా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీలోనే పెద్దల హాస్తం ఉండటంతోనే అధికారులు నోరుమెదపడం లేదని తెలుస్తోంది.

**చదునుకు అనుమతి అవసరం లేదా...?**

పట్టా, ప్రభుత్వ భూమి అనే తేడా లేకుండా రియల్ వ్యాపారులు భారీగా భూదందాలు కొనసాగిస్తున్నారు. ఆ భూ దాహాన్నికి అడ్డు అదుపు లేకుండా పోయింది. విజయవాడ ప్రధాన రహదారికి అతీసమీపంలోనున్న అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం అనాజ్‌పూర్ గ్రామంలోని రెవెన్యూ భూమిలో ఈ తతంగా నడుస్తుంది. రామోజీఫీలీం సిటీకి పక్కనున్న గుట్టలను, కొండలను పర్యవరణ అనుమతులు లేకుండానే ఓ రియల్ వ్యాపారులు ధ్వంసం చేస్తున్నారు. అంతేకాకుండా ఆ గుట్టల్లోనున్న లోయలు, చెరువులను పూర్తిగా పూడ్చివేయడం గమనార్హం.

మిగతా 2లో..



## వీళ్లదే రాజ్యం..

అధికారంలో ఏ పార్టీలున్న ఆ నాయకులు తమ ప్రవృత్తిగానే కబ్జాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం కనిపించిన ఖాళీ జాగ కబ్జాలు చేసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అధికార మార్పిడి జరిగిన కబ్జాలు చేయడం ఆగడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూ వ్యవహారాలు చేస్తే ప్రస్తుతం ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ప్రభుత్వంలో క్రీయశీలకంగా పనిచేసే నాయకుల బంధువులు, స్నేహితులు అధికార దుర్వినియోగం చేసుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ అదే సామాన్యుడు పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎంతో శ్రమిస్తాడు. ఆ సామాన్యుడు గూడు కోసం భూ కబ్జా చేస్తే వెనుకముందు ఆలోచించకుండా తొలగించడం అధికారులకు సులభమైన విధి. కోట్ల విలువైన భూమిని కబ్జాలు చేస్తే పట్టించుకునే నాథుడే లేకపోవడం గమనార్హం. రియల్ వ్యాపారులు అనాజీపూర్ గుట్టలను నెలమట్టం చేస్తే మౌనంగా ఉంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం హస్తం పార్టీలో శాసించే స్థాయిలోనున్న నాయకుడి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.



## ‘కిక్కు’ పంచాయతీ.. ఐఏఎస్ బలి



- తెలంగాణ రాజకీయాల్లో ఫుల్ హీట్
- సీనియర్ ఐఏఎస్ అధికారి రిజ్వీ
- స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు
- వీఆర్ఎస్ దరఖాస్తుకు ప్రభుత్వ ఆమోదం
- ఆయనకు మరో పదేళ్లపాటు సర్వీసు
- రిజ్వీపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి జూపల్లి
- సీఎం రేవంత్ దృష్టికి రిజ్వీ వ్యవహారం
- మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ మధ్య వివాదం
- రెండేళ్లలో వరుస బదిలీలతో మనస్తాపం

02

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రౌడీషీటర్ : కేసీఆర్

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ సమావేశం
- బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్న కేసీఆర్
- కాంగ్రెస్ రౌడీషీటర్‌ని బరిలోకి దింపింది
- శాంతిప్రియ పౌరులకు ఇది అవమానం
- కాంగ్రెస్ మోసాలతో రాష్ట్రాన్ని దోచుకుంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి గెలుపు ఖాయమని పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో..

## కొత్త పార్టీ పెడతా..!

- యాదగిరిగుట్టలో కల్వకుంట్ల కవిత
- యాదాద్రిని కేసీఆర్ చక్కగా పునర్నిర్మించారు
- ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే జనం బాట
- అక్టోబర్ 25 నుంచి 4నెలల పాటు కార్యక్రమం



02



## 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్'గా తెలంగాణ

- రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు
- మెల్‌బోర్న్‌లో కీలక సమావేశాలు నిర్వహణ
- ఆర్ఎంఐటీ లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు
- 250 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలి

02

## రాష్ట్రంలో అన్‌క్లెయిమ్డ్ డబ్బు రూ.2,095.10 కోట్లు

- బ్యాంకుల్లో లావాదేవీలు జరగని ఖాతాలు
- కోట్ల రూపాయలు పేరుకుపోతున్నాయి
- ఇలాంటి ఖాతాలను ఆర్‌బీఐ గుర్తించింది
- రాష్ట్రవ్యాప్తంగా 78,53,607 ఖాతాలు
- 250 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- 13 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక క్యాంప్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకుల్లో పదేళ్లుగా ఎలాంటి లావాదేవీలు జరగని వినియోగదారుల ఖాతాల్లో రూ.2,095.10 కోట్లు పేరుకుపోయాయి. ఇలాంటి 78,53,607 ఖాతాలను మిగతా 2లో..




## తప్పనిపిస్తే చెప్పుతో కొట్టండి

- పోచారం శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్‌కి దగ్గరయ్యారంటూ నాపై విమర్శలు
- నేను ఎలాంటి దుర్మార్గపు పనులకు పాల్పడలేదు
- ప్రత్యర్థులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు
- నాకు పదవులపై ఎలాంటి ఆశలు లేవు
- ప్రజల కోసమే సీఎం రేవంత్ రెడ్డితో కలిశాను



విశాలభారతి, స్టేట్ బ్యూరో: అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారంటూ తనపై వస్తున్న విమర్శల పట్ల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘‘నా రాజకీయ జీవితంలో ఎలాంటి దుర్మార్గపు పనులకు పాల్పడలేదు. ప్రజల కోసమే పనిచేశాను. కొందరు పనిగట్టుకొని నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ నేను నా స్వార్థం కోసం మిగతా 2లో..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రౌడీషీటర్ : కేసీఆర్

( మొదటిపేజీ తరువాయి )

"జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే మాగంటి సునీత గోపీనాథ్‌ను ఎన్నిక చేయాలని నిర్ణయించుకున్నారు" అని ఆయన అన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో రౌడీషీటర్ అభ్యర్థిని బరిలోకి దించడాన్ని తీవ్రంగా ఖండించారు. "హైదరాబాద్‌లోని చదువుకున్న, శాంతిప్రియ పౌరులకు ఇది అవమానం. ఇటువంటి రాజకీయాలను ఓటర్లు ఖండితంగా తిరస్కరిస్తారు. హైదరాబాద్ గౌరవం, చట్టబద్ధతను కాపాడతారు" అని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, మోసంతో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకుందని కేసీఆర్ ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి వేగం పూర్తిగా తగ్గిపోయింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన విమర్శించారు. పార్టీ నేతలకు ప్రతి ఇంటికీ వెళ్లాలని.. బాకీ కార్డును ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టాలని ఆదేశించారు. "సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలవాలి" అని లక్ష్యం నిర్దేశించారు. గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రచారం ముమ్మరం చేయాలి..



రాష్ట్ర ఆర్థిక స్థితి, అభివృద్ధి ఆగిపోవడం గురించి ప్రజలకు వివరించాలన్నారు. హైదరాబాద్ గౌరవం కాపాడాలని.. రౌడీషీటర్ రాజకీయాలను తిరస్కరించాలని ఓటర్లకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు , మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ తదితర సీనియర్ నేతలు హాజరయ్యారు. నియోజకవర్గ డివిజన్లు, క్లస్టర్ల ఇన్‌చార్జులు, కార్పొరేటర్లు కూడా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ గారు సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనా కాలంలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత సూచించారు.

# కొత్త పార్టీ పెడతా..!

- యాదగిరిగుట్టలో కల్వకుంట్ల కవిత
- యాదాద్రిని కేసీఆర్ చక్కగా పునర్నిర్మించారు
- ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే జనం బాట
- అక్టోబర్ 25 నుంచి 4నెలల పాటు కార్యక్రమం
- అన్ని వర్గాల సమస్యలు తెలుసుకుంటా
- ప్రజాసమస్యల పరిష్కారానికి దృష్టి పెడతా
- జనం బాటకి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం దర్శించుకున్నారు. కవితకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని ఉద్ఘాటించారు కవిత. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాల గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. రాజకీయాల గురించి తెలంగాణ జాగృతి తరఫున మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తానని... అందులో ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదని... ఆయా పార్టీలతో ప్రజలకు మేలు జరగాలని సూచించారు కవిత. తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం



తెలుసుకోవటానికే 'జనం బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. ఎల్లుండి నుంచి 4నెలల పాటు 'జనం బాట' కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటానని వెల్లడించారు. 'జనం బాట కార్యక్రమానికి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సుల కోసమే తాను ఇక్కడకి వచ్చానని చెప్పుకొచ్చారు. మొన్న తిరుపతి, ఇప్పుడు యాదాద్రి దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి దేవుడు తనకు ఇవ్వాలనే దైవ దర్శనం చేసుకుంటున్నానని కవిత వివరించారు. ఈ నెల 25వ తేదీన తమ సొంతూరు నిజామాబాద్ నుంచి 'జనం బాట' కార్యక్రమం ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం 33జిల్లాల్లో 4నెలలు పాటు జరుగుతుందని వివరించారు.

# రాష్ట్రంలో అన్‌క్లెయిమ్డ్ డబ్బు రూ.2,095.10 కోట్లు

( మొదటిపేజీ తరువాయి )

ఆర్‌బీఐ గుర్తించింది. చాలా మంది తమ ఆర్థిక విషయాలను ఎవరితో పంచుకోవడానికి ఇష్టపడరు. వారికి అనుకోకుండా ఏమైనా జరిగినా బ్యాంకు ఖాతాల్లో డబ్బులున్నాయన్న విషయం కుటుంబ సభ్యులకు తెలియదు. మరోవైపు కొందరు బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసి మరిచిపోతుంటారు. ఇలా ఆగస్టు 31, 2025 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 78,53,607 ఖాతాల్లో రూ 2,095.10 కోట్లు పేరుకుపోయాయి. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకు ఖాతాను పదేళ్లకు మించి ఆపరేట్ చేయకపోతే అందులో ఉన్న డబ్బు డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ (డీఈఏఎఫ్) ఖాతాకు చేరుతుంది. ఆర్‌బీఐ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఖాతాలపై బ్యాంకులు ఈ నెల 13వ తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 30 బ్యాంకులలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉండగా.. అందులో ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లోనే 21,61,529 ఖాతాలలో రూ 586.98 కోట్లు మూలుగుతున్నాయి. తర్వాత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 20,70,208 ఖాతాల్లో రూ.467.76 కోట్లు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఈ అన్‌క్లెయిమ్డ్ డబ్బు




అధికంగా ఉండిపోయింది.చనిపోయిన వారి బ్యాంక్ ఖాతాల్లో ఏమైన డబ్బులు ఉన్నాయని భావిస్తే వారి కుటుంబ సభ్యులు ఉద్గం పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు. మొదట ఉద్గం పోర్టల్‌లో లాగిన్ కావాలి. తర్వాత కుటుంబ సభ్యుని వివరాలు నమోదు చేయాలి. అప్పుడు ఖాతాలోని నగదు నిల్వ వివరాలు తెలుస్తాయి.

ఒకవేళ డబ్బు ఉంటే సంబంధిత బ్యాంక్‌ను సంప్రదించి, ఖాతాదారుడి మరణ ధ్రువీకరణ పత్రం, ఇతర పత్రాలను సమర్పించి క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే ఖాతాదారుడు బ్యాంక్‌లో డబ్బులు జమచేసి మర్చిపోతే సదరు ఖాతాదారుని ధ్రువీకరణ పత్రాలు, కేవైసీ పత్రాలతో సంప్రదించాలి. అన్నీ పరిశీలించిన తర్వాత బ్యాంకు ఖాతాలోని డబ్బులను అప్పగిస్తుంది. డిసెంబర్ 31వ తేదీవరకు క్లెయిమ్ చేసుకోకపోతే డీఈఏఎఫ్‌లో ఆ డబ్బు జమ అవుతుంది. బ్యాంక్‌లో డబ్బులు జమచేసి పదేళ్లుగా లావాదేవీలు జరగని ఖాతాలను అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా పరిగణిస్తాం. వీటిపై డిసెంబర్ 31 వరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తాం. చనిపోయినవారి ఖాతాల్లో ఉన్న డబ్బులను సంబంధిత కుటుంబ సభ్యులు తగిన పత్రాలను అందించి డ్రా చేసుకోవచ్చు. ఉద్గం పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు.

# తప్పనిపిస్తే చెప్పుతో కొట్టండి

( మొదటిపేజీ తరువాయి )

ఏదైనా నిర్ణయం తీసుకొనివుంటే చెప్పుతో కొట్టాలి'' అని ఆయన అన్నారు. బాన్సువాడలో గురువారం నాడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం పోచారం శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. కొందరు ప్రత్యర్థులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి, స్వార్థం కోసం రేవంత్ రెడ్డితో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాడంటూ మీడియాలో, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారికి రాజకీయపరమైన సమాధానం ఇస్తున్నానని పోచారం ఘాటుగానే మాట్లాడారు. ''నాకు పదవులపై ఎలాంటి ఆశలు లేవు. కేవలం ప్రజల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిశాను. కార్యకర్తలు దాదాపు రూ.500 కోట్ల విలువైన పనులు చేసి ఉన్నారు. వాళ్లకు నిధులు అందక నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంకా వేరే నిధులు కూడా రావాల్సి ఉంది. రేవంత్ రెడ్డితో కలిసి కొంత ఇప్పించగలిగాను. ఫలితాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చేతనే కొన్ని పరిష్కారం అవుతాయి. కాబట్టి, ఆయన్ను కలవాల్సి వచ్చింది. నా రాజకీయ జీవితంలో ఏనాడూ దుర్మార్గపు పని చేయలేదు. ప్రజల కోసమే పని చేశాను. ప్రజలే నా కుటుంబ సభ్యులు అనుకున్నా. అట్లనే బతుకుతా'' అని పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సహకారం ఉండాలని, నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అడగగానే అనేక నిధులను ఇచ్చి బాన్సువాడ అభివృద్ధికి సహకరించారని శ్రీనివాసరెడ్డి ప్రస్తావించారు. ఇప్పుడు కూడా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే రూ.వందల కోట్ల అభివృద్ధి నిధులను బాన్సువాడ నియోజకవర్గానికి మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తన దగ్గరికి వచ్చినప్పుడు వాళ్ల అభ్యర్థనలు పరిష్కరించడానికి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రేవంత్ రెడ్డితో కలిశానంటూ పోచారం శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ''సాంకేతికంగా నేను బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందాను. సాంకేతికంగా నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. స్పీకర్‌కు ఇదివరకు నా అభిప్రాయాన్ని వెల్లడించాను'' అని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ దానిని శిరసావహిస్తానని పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్వార్థం కోసం పార్టీలు మారేందుకు తనకు ఎలాంటి వ్యాపారాలు, భూపంచాయతీలు లేవన్నారు. తనకు ఉన్నదల్లా కేవలం ప్రజలకు సేవ చేయడమేనని, బతికున్నన్ని రోజులు ధర్మంగా ఉండడం మాత్రమేనని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల కోసం తాను తీసుకున్న నిర్ణయం తప్పని ప్రజలు చెప్పితే పదవుల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు.

# 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్'గా తెలంగాణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్'గా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి బుధవారం మెల్‌బోర్న్‌లో కీలక సమావేశాలు నిర్వహించి, రాష్ట్రంలో పెట్టుబడులు, ఉన్నత విద్య, పరిశోధనల కోసం మార్గం సుగమం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మెల్‌బోర్న్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయం 'ఆర్ఎంఐటీ'తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు చేసింది. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో శక్తి నాగప్పన్, ఆర్ఎంఐటీ డిప్యూటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కేథరీన్ ఇట్సియోపౌలోస్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఈ ఒప్పందం లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్, పరిశోధన, అభివృద్ధి, ఉన్నత విద్య, రెడీ టు వర్క్ ఫోర్స్ తయారీకి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆసియాలోనే అగ్రగామిగా ఎదుగుతున్న తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తు జీనోమ్ వ్యాలీకి బ్లూ ప్రింట్‌గా ఉపయోగపడుతుందన్నారు. యువతను లైఫ్ సైన్సెస్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తాజా ఒప్పందంలో భాగంగా ఉమ్మడి పీహెచ్‌డీ



కార్యక్రమాలు, స్టూడెంట్ ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ అందుబాటులోకి వస్తాయన్నారు. పరిశోధక విద్యార్థులు బిట్స్ హైదరాబాద్, ఆర్ఎంఐటీ యూనివర్సిటీల నిపుణుల మార్గనిర్దేశంలో పరిశోధన చేసే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ రంగ దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇండస్ట్రియల్ పేలుడు పదార్థాలు, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న ఒరికా సీఈవో, ఎండీ సంజీవ్ గాంధీతో మంత్రి భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సుస్థిరత , తయారీ, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి ఆహ్వానించారు. దీనికి ఒరికా సీఈవో సానుకూలంగా స్పందించారు. మరోవైపు, ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యా సంస్థ విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) తెలంగాణలో 'ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సిటీ'ని 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరచడం విశేషం.

# ఘనంగా దోర్నాల ఆంజయ్య జన్మదిన వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:**

గట్టుప్పల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు దోర్నాల ఆంజయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు ఘనంగా కేకు కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో దోర్నాల ఆంజయ్య యువ నాయకులు భరద్వాజ్ ఎమ్మెల్యే ని కలిసిన అనంతరం అంజయ్య కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

- సీఎం అధ్యక్షత మంత్రివర్గ సమావేశం
- రాష్ట్రంలో త్వరలో పంచాయతీ ఎన్నికలు
- సర్పంచ్‌లుగా పోటీ చేసే వారికి శుభవార్త
- ఈ మేరకు ఆర్డినెన్స్ ద్వారా ఆమోదం
- ఎస్ఎల్‌బీసీ సొరంగం పునరుద్ధరణపై చర్చ
- పంచాయతీరాజ్ అధికారులు అధ్యయనం
- దస్త్రంపై మంత్రి సీతక్క ఇప్పటికే సంతకం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసే వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం (సెప్టెంబర్ 23) సమావేశమైన మంత్రివర్గం.. ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందు



కు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నట్లు సమాచారం. దీంతోపాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం పునరుద్ధరణపై కూడా కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

మంత్రివర్గం ఆమోదం లభించిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేయొచ్చు. కాగా, పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. దీంతో ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్‌లో చేసిన చట్ట సవరణను.. తెలంగాణ పంచాయతీరాజ్ అధికారులు అధ్యయనం చేశారు. రాష్ట్రంలోనూ చట్టాన్ని సవరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించారు. ఆ దస్త్రంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే సంతకం చేశారు. తాజాగా మంత్రివర్గ సమావేశంలో సమర్పించడంతో.. చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

1994లో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించడంలో భాగంగా.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించారు. ఈ నిషేధంపై గతంలో పలు సందర్భాలలో హైకోర్టు, సుప్రీంకోర్టులలో కూడా వ్యాఖ్యలు దాఖలయ్యాయి. ఈ నిబంధన రాజ్యాంగంలోని సమానత్వ హక్కుకు.. విరుద్ధమనే వాదనలు వినిపించాయి. కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున.. పాత నిబంధనను మార్చాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. దీంతో 2024 డిసెంబర్ 20న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన వచ్చింది. కానీ అప్పుడు ఈ అంశానికి కేబినెట్ ఆమోదం లభించలేదు. తాజాగా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈనెల 9నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా.. బీసీ రిజర్వేషన్ల అంశంతో వల్ల ఎలక్షన్స్‌కు బ్రేక్ పడింది. హైకోర్టు ఎన్నికలను నిలిపివేస్తూ 4 వారాలకు విచారణ వాయిదా వేసింది.

# 'కిక్కు' పంచాయతీ.. ఐఏఎస్ బలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఓవైపు ఐఏఎస్ అధికారి వీఆర్ఎస్.. మరోవైపు కీలక మంత్రి లేఖ తెలంగాణ రాజకీయాలను హీటెక్కించింది. తెలంగాణ ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణచేశారు. వీఆర్ఎస్‌కు ఆయన పెట్టుకున్న దరఖాస్తును ప్రభుత్వం ఆమోదించింది. అక్టోబర్ 31 నుంచి రిజ్వీ పదవీ విరమణ అమల్లోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. నిజాయతీగా పనిచేసే అధికారిగా పేరు తెచ్చుకున్న రిజ్వీకి.. మరో పదేళ్లపాటు సర్వీసు ఉంది. భవిష్యత్తులో కేంద్ర కార్యదర్శి, రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయ్యే అవకాశం కూడా ఉంది. అయినా కూడా ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేయడం.. ప్రభుత్వం ఆమోదించడం చర్చకు దారితీసింది. ఈ క్రమంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజ్వీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఎస్‌కు రాసి లేఖ బయటపడ్డం కలకలం రేపుతోంది. సీఎస్‌కు రాసిన లేఖలో రిజ్వీపై తీవ్ర ఆరోపణలు చేశారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రిజ్వీ ఉద్దేశపూర్వకంగా విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. మంత్రిగా తన విధుల నిర్వహణకు అడ్డంకులు సృష్టించారని జూపల్లి ఆరోపించారు. హై సెక్యూర్డ్ లేబుల్స్ కోసం కొత్త సాంకేతికతతో టెండర్లు పిలవాలని ఆదేశించినా కూడా రిజ్వీ పాత కంపెనీకే అవకాశం కల్పించారన్నారు ఆరోపించారు. క్యాప్రికార్న్ బ్లెండర్స్ నుంచి చట్టవిరుద్ధంగా 6 కోట్ల 15 లక్షల రూపాయలు వసూలు చేసినట్టుగా ఆరోపణలున్నాయన్నారు. లిక్కర్ సంస్థలకు అనుమతుల జాప్యంతో ఉత్పత్తి తగ్గి రాష్ట్రానికి 223 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని లేఖలో పేర్కొన్నారు మంత్రి. రికార్డులు ఇవ్వమని అడిగితే నివేదికల పేరుతో రిజ్వీ జాప్యం చేశారన్నారు. టీజీబీసీఎల్ ఎండీకి అవసరమైన వివరాలు రిజ్వీ ఇవ్వలేదని.. ఏబీడీ లిమిటెడ్ మద్యం ఉత్పత్తి, ధర నిర్ణయంలో జాప్యం కారణంగా భారీ నష్టం వాటినట్లు మంత్రి చెప్తున్నారు. రిజ్వీ వీఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించాలని సీఎస్‌ను కోరిన జూపల్లి.. అనుచిత ప్రవర్తన, క్రమశిక్షణ ఉల్లంఘన నేపథ్యంలో రిజ్వీపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐఏఎస్ అధికారిపై ఆరోపణలు చేస్తూ మంత్రి జూపల్లి రాసిన లేఖ.. తెలంగాణ ప్రభుత్వంలో కలకలం రేపుతోంది. మంత్రి జూపల్లి ఫిర్యాదుపై అంతర్గత విచారణ జరిపిస్తోంది ప్రభుత్వం. మరోవైపు సీఎం రేవంత్ దృష్టికి కూడా ఐఏఎస్ రిజ్వీ వ్యవహారం వెళ్లినట్టు తెలుస్తోంది. విచారణ ప్రారంభమైతే కేసులో ఇరుక్కుంటాననే అనుమానంతోనే రిజ్వీ వీఆర్‌ఎస్‌కి దరఖాస్తు చేసుకున్నట్టు చర్చ జరుగుతోంది. మరోవైపు జూపల్లి, రిజ్వీ ఎపిసోడ్‌పై సంచలన ఆరోపణలు చేశారు మాజీ మంత్రి కేటీ రామారావు. 500కోట్ల రూపాయల టెండర్ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య నలిగిపోయే రిజ్వీ వీఆర్ఎస్‌కి అప్లై చేసుకున్నారని ఆరోపించారు.

మరోవైపు ఐఏఎస్ అధికారులను వేధించడం సరికాదన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్‌కి అప్లై చేశారో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల ఒత్తిడికి లొంగకపోతే వాళ్లను వేధిస్తారా.. బలిచేస్తారా అంటూ మండిపడ్డారు లక్ష్మణ్. రిజ్వీ వీఆర్ఎస్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలిపై ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఒకవేళ రిజ్వీ తప్పుచేసి ఉంటే ఇన్ని రోజులూ ఎందుకు మాట్లాడలేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రిజ్వీని వరుసగా బదిలీ చేస్తున్నారు. దీంతో ఆయన ఒకింత అవమానానికి గురవుతున్నారని ఐఏఎస్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకునే నాటికి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శిగా రిజ్వీ కొనసాగుతున్నారు. 2023 డిసెంబర్ 14న విద్యుత్ శాఖ కార్యదర్శి పదవితో పాటు టీజీ ట్రాన్స్ కో, టీజీ జెన్కో సీఎండీ గా బాధ్యతలు అప్పగించింది. మరుసటి సంవత్సరం 2024 జూన్ 24న వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శిగా బదిలీ చేసింది. ఆ తరువాత ఎక్సైజ్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. 2025 సెప్టెంబర్ నెలలో సాధారణ పరిపాలన విభాగం (జేఏడీ) పొలిటికల్ కార్యదర్శిగా నియమించింది.




# ప్రకృతిపై 'రియల్' గొడ్డలి





( మొదటిపేజీ తరువాయి )

అధికారులు తమకేమీ తెలియదన్నట్టు వ్యవహారించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు సీలింగ్, మరో వైపు ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జాలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా రియల్ వ్యాపారులు చేసే ఆగడాలను అడ్డుకునే ధైర్యం అధికారులు, అధికార పార్టీలు మౌనంగా వ్యవహారిస్తున్నాయి. క్షేత్రస్థాయిలోని నేతలను రియల్ వ్యాపారులు మచ్చిక చేసుకోని తమ సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. జేసీబీలు, హీటాచీలు, టిప్పర్లతో కొండలు, గుట్టలకు పగళ్లు పడుతున్నాయి. పచ్చటి పర్యవరణంలో రియల్ వ్యాపారం స్వలాభం కోసం ధ్వంసం చేయడం భధకరంగా ఉందని పర్యవరణ ప్రేమికులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ పర్యవరణ పకృతిని కాపాడాలని స్థానికులు వేడుకుంటున్నారు.

విశాల భారతి

vishalabharati
Telugu Daily

శుక్రవారం, హైదరాబాద్ 24 అక్టోబర్ 2025

## మైనర్ బాలికపై అత్యాచారం

**రాజేంద్రనగర్, విశాల రతి :**

ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన శంషాబాద్ మండల పరిధిలోని పిల్లోని గూడలో జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక ఈనెల 18వ తేదీన ఇంట్లో ఒంటరిగా ఉండగా వరుసకు బంధువైన ఓ యువకుడు నీళ్లు కావాలని ఇంట్లోకి వచ్చాడు. అనంతరం ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశాడు. బాలిక కేకలు వేయడంతో స్థానికులు నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. నిందితుడని షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ కు చెందిన నవీన్ గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు.

## డీజీపీ కార్యాలయం ముట్టడిలో ఎంపీ ఈటెల రాజేందర్

**కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



గోరక్షక్ సోను సింగ్ పై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయలయాన్ని ముట్టడి కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బయలుదేరుతున్న తరుణంలో డిజిపి కార్యాలయం ప్రాంగణంలో గన్ పార్క్ వద్ద అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గోరక్ష కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని చాల బాధకరం అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన దేశంలో గోవును పూజిస్తాం ఆ గోమాతలను రక్షించుకోవడానికి సనాతన ధర్మాన్ని నమ్ముకున్న లక్షలాది మంది భక్తులు, గోరక్షకులు నిరంతరం ప్రయత్నం చేస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను తరలించే వారిని కాపాడుతున్నారని అన్నారు.గోరక్షకుల మీద అనేకమైన అక్రమ కేసులు పెట్టి వారిని హింసలకు గురి చేశారు దానికి పరాకాష్ట ఈరోజు జరిగిన సంఘటననే నిదర్శనం అన్నారు. ఓల్డ్ సిటీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంత్ ను కాల్చి చంపే ప్రయత్నం చేశాడు గోవులను తరలిస్తున్న సమాచారాన్ని ఇస్తాను రమ్మని ఫోన్ చేసి సోనూ సింగ్ ను పిలిచి సోనూ సింగ్ పై కాల్పులు జరిపి పారిపోయిన ఇబ్రహీం బహదూర్ పురకి చెందిన వ్యక్తిగా తెలుస్తుందని వెంటన అతనిని అదుపులోకి తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలుపడం జరిగింది. ప్రభుత్వం ఎటువైపు ఆలోచిస్తుందో అర్థంచేసుకోవాలన్నారు. ఈ ఘటనకు సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వామే వహించాలన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గోరక్షకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు చిన్నారులు మృతి

- బైకును వెనకాల నుండి ఢీ కొట్టిన ట్రాక్టర్
- ఒకే కుటుంబంలో ఇద్దరు చిన్నారులు మృతి
- తండ్రికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు
- ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తమ్మలోనిగూడ గేటు సమీపంలో గురువారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన తల్లాటి స్వామి మోటార్ సైకిల్ పైన తన కుమారులు అభిరాం (9), సాత్విక్ రామ్ (5), ఆర్థిక రామ్ (8) ముగ్గురిని యాచారం బస్టాండ్ వద్ద బైక్ పైన తీసుకుని మాల్ వెళుతుండగా, మార్గమధ్యంలో తమ్మలోని గూడ గేటు వద్దకు రాగానే అదే సమయంలో మాల్ వైపు వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడుపుకుంటూ వచ్చి మోటార్ సైకిల్ కు వెనకాల నుండి ఢీ కొట్టగా అభిరామ్, ఆర్థిక రామ్ వీరిద్దరికీ తలకు బలంగా గాయాలకావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రితో పాటుగా సాత్విక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబంలో ఇద్దరిని కోల్పోవడంతో ముద్వేన్ గ్రామం శోకసంద్రంగా మారింది. తల్లాటి స్వామి, హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## రజక వృత్తిదారులు సమస్యలను పరిష్కరించండి



**బాతరాజు యాదగిరి,కానుగు బాలరాజు**

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలో చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీలలో ఉన్న రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఆర్డిఓ వి. శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి కి వేరువేరుగా వినతి పత్రములను సమర్పించడం జరిగింది. ముందుగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి చౌటుప్పల్ మండల రజక సంఘం అధ్యక్షులు బాతరాజు యాదగిరి,మున్సిపల్ అధ్యక్షులు కానుగు బాలరాజు ల ఆధ్వర్యంలో పూల మాలలు వేయడం జరిగింది.అనంతరం రజకవృత్తి దారుల సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల అధ్యక్షులు బాతరాజు యాదగిరి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రం ను సమర్పించడం జరిగింది. చౌటుప్పల పట్టణం మరియు మండల పరిధిలో అనేక కంపెనీలు ఉన్నాయి.ఆయా కంపెనీలలో కార్మికుల ధోబి పనులు,(బట్టలు ఉతికే) పనులు మండలం మరియు పట్టణాలలో ఉన్న రజక వృత్తి దారులకు పని కల్పించి,వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.గతంలో దివిస్ కంపెనీ వారు స్థానికంగా లింగోజిగూడెంలో ఉన్న రజకులకు పనులు ఇవ్వడం జరిగింది.ఈ మధ్యకాలంలో హైదరాబాద్ లాండ్రి కాంట్రాక్ట్ వారికి ఇవ్వడం జరుగుతుంది. కావున స్థానికంగా ఉన్న పరిశ్రమల యజమాన్యాలు ,స్థానికంగా ఉండే రజక వృత్తిదారులకే తమ బట్టలు వేసి వారికి ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే బోయిన వెంకటేశం,మండల కార్యదర్శి సామకూర యాదయ్య,పట్టణ కార్యదర్శి బాతరాజు దశరథ,మలిగే బాలకృష్ణ,కేతరాజు అచ్చయ్య,కానుగు మల్లేశం,పడమటి లింగస్వామి, కానుగు శివకుమార్,కోలుకులపల్లి సాలయ్య,మలిగే కృష్ణ,ఐతరాజు లింగస్వామి,కానుగు సతీష్,కేతరాజు శేఖర్,మలిగ నరసింహ,మలిగ జంగయ్య,భాతరాజు లక్ష్మయ్య,శంకరయ్య, నరసింహ,వివిధ గ్రామాల నుండి రజక వృత్తిదారులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్స్ట్రక్షన్స్ వద్ద కరెంటు వైర్ల దొంగలు

- నూతన భవన నిర్మాణాలే టార్గెట్
- కారు వచ్చి ఎంచక్కా చోరీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**



మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలను దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నూతన నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు నిందితులు.వారి వద్ద నుంచి మారుతి స్విఫ్ట్ కారు, బజాజ్ పల్సర్ బైకు రూ.4 లక్షల విలువైన విద్యుత్ వైర్లు 81 బేండల్స్ ను స్వాధీనం చేసుకున్నారు మియాపూర్ పోలీసులు. అందుకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బీహార్ కు చెందిన దీలిప్ కుమార్ హఫీజ్ పేటలో ని మార్తాండ నగర్ లో నివాసం ఉంటున్న నిశాల్ కరల్కర్ లు స్నేహితులు.జల్సాలకు, చెడు వ్యసనాలకు అలవాటు ఈజీ మనీ కొరకు నిర్మాణంలో ఉన్న భవనల్లో పగలు రెక్కీ నిర్వహించి రాత్రి పుట కారులో వెళ్లి అక్కడ నిలువ చేసిన విద్యుత్ వైర్లు, గృహపకరణాలకు అవసరమైన సామాగ్రిని ఎత్తుకెళ్లి స్క్రాప్ దుకాణాలు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారన్నారు. నిందితులపై గతంలో ఎనిమిది కేసులు మియాపూర్ లో మూడు కేసులు మొత్తం 11 కేసులు ఉన్నాయని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో మియాపూర్ సిఐ శివప్రసాద్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్ కుమార్

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**



అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పోలీస్ స్టేషన్‌లో గురువారం రోజు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పందిరి ప్రియాంక రెడ్డిని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కందికంటి విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రియాంక రెడ్డికి పూల మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ రావిరాల గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో గల ఎంపి డి ఓ కార్యాలయం నందు రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైనటువంటి 136 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలు చేస్తోంది. నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పినపాక నియోజకవర్గంలో ఆదివాసీలు, వెనుకబడిన కులాలవారు, పేదవారు ఎక్కువగా ఉన్నందున 3,500 ఇల్లు సరిపోవు అదనంగా మరొక 1000 ఇల్లు కావాలి అని రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిని కోరగా తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిని సంప్రదించి అదనంగా 1000 ఇళ్లను మంజూరు చేసారు అని అన్నారు. పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం, అలాగే సొంత స్థలం ఉన్నవారికి తొలి దశలో ప్రాధాన్యం ఇస్తున్నారు. అర్హులైనటువంటి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడకూడదు అని తెలియజేస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఆర్ ఓ ప్రసాద్ , ఏం పి డి ఓ జమల రెడ్డి, హౌసింగ్ ఏ ఈ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడి అదృశ్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** నాగోల్ పరిధిలోని ఖుషి నగర్ ప్రాంతంలో వృద్ధుడు అదృష్టమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాల జితేందర్ రావు (60) కృషినగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడని గురువారం రోజు మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు తన వెంట ఫోన్ తీసుకు పోకుండా ఇంట్లో వదిలి వెళ్లినట్లు సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో తమకు తెలిసినటువంటి బంధుమిత్రులను తన ఆచూకీ కోసం ఎంత వెతికినా ఇటువంటి సమాచారం తెలియకపోవడంతో బయందలన గుర్రై భార్య దీపిక నాగోల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి తన భర్త ఆచూకీ కోసం ఫిర్యాదు చేయడంతో ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు జితేందర్ రావు కనిపించకపోవడంతో ఆయన జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## కీసర నూతన తహసీల్దార్ గా యాదగిరి రెడ్డి



**కీసర,విశాలభారతి :** కీసర నూతన తహసీల్దార్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన యాదగిరి రెడ్డి.ఉదయం కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తహసీల్దార్ యాదగిరి రెడ్డి. అనంతరం ఆలయ మహా మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కింది స్థాయి ఉద్యోగస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు.తహసీల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సరైన సమాధానం చెప్పండి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు విశ్వనాథ్,మహేందర్,సీనియర్ అసిస్టెంట్ జగదీష్,గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గూడూరులో జిల్లా కలెక్టర్ పర్యటన



**చిన్నగూడుర్, విశాలభారతి:**

గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ చిన్న గూడూరు కె.జి.బి.వి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడీ సెంటర్ ను, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కె.జి.బి.వి, జిల్లా పరిషత్ పాఠశాలలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, కిచెన్ షెడ్, స్టోర్ రూంను పరిశీలించి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని, విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. పాట్యాంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు, నిలువ చేసే ఫ్రీజర్స్, వ్యాక్సిన్ నిల్వ పద్ధతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పర్యటనలో కలెక్టర్ వెంట పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, పి.హెచ్.సి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ కార్యాలయం ముట్టడిలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

**ఎల్బీనగర్, విశాలభారతి:**



నిన్న ఘట్కేసర్ పరిధిలోని పోచారం పోలీస్‌స్టేషన్ సమీపంలో గోరక్షకుడు ప్రశాంత్‌పై జరిగిన దారుణ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డీజీపీ కార్యాలయాన్ని GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ముట్టడించడంతో అక్కడ భారీగా పోలీసులు మోహరించి, ముట్టడిని అడ్డుకోవడంతో కార్పొరేటర్ తో పాటు పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని బేగంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గోరక్షకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. గోమాత రక్షణ కోసం కృషి చేస్తున్న ప్రశాంత్‌పై జరిగిన దాడి కేవలం వ్యక్తిపై కాకుండా ఆ విలువలపై దాడి. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్నారు. అదేవిధంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాజీవ్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకరర్త గోశిక నాగరాజు ఇటీవల స్వర్గస్తులైనారు.వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న రాజీవ్ గాంధీ సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని రాజీవ్ గాంధీ ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సర్వి నరసింహ గౌడ్ చేతులు మీదగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

## కోహెడ గ్రామంలో విద్యార్థిని ఆత్మహత్య

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో ఓ విద్యార్థిని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని విషాద ఘటన చోటుచేసుకుంది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. కోహెడ గ్రామానికి చెందిన బుద్ధ నర్సింహ (48), జీహెచ్ఎంసీ వర్కర్, తన భార్య, ముగ్గురు కుమార్తెలతో కలిసి నివసిస్తున్నాడు. అక్టోబర్ 21న కుటుంబంతో కలిసి చిన మద్దుల గ్రామంలోని అత్తగారి ఇంటికి వెళ్లి, 22వ తేదీ ఉదయం తిరిగి తమ ఇంటికి వచ్చినట్లు,22వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులు సాధారణంగా నిద్రపోగా, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నర్సింహ తన విధి కోసం బయలుదేరాడు. ఉదయం అన్నయ్య కుమారుడు లోకేష్ ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు, ఇంట్లో లోపల నుండి తలుపు వేసి ఉంది అని. లోకేష్ తలుపు బద్దలుకొట్టి లోపలికి వెళ్లగా, నర్సింహ రెండో కుమార్తె బుద్ధ శ్రీజ (18) చాక్లెట్ రంగు లుంగీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరిబిగించి ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించారు.సమీప నివాసులు, బంధువులతో సంఘటనా స్థలానికి చేరుకోగా, వెంటనే 108 అంబులెన్స్‌ను పిలిపించారు. వైద్య సిబ్బంది పరిశీలించి, శ్రీజ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాచారం, విశాలభారతి:**

మల్లాపూర్ డివిజన్ పరిధిలో, 60 లక్షల రూపాయలతో సూర్యనగర్ కాలనీ జనప్రియ టౌన్షిప్ మరియు బాంక్ కాలనీ ప్రధాన రహదారి బి టీ రోడ్డు కార్పెటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి . ఇట్టి శంకుస్థాపన కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యానగర్ కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరి గౌడ్, బాంక్ కాలనీ అధ్యక్షుడు జెట్టంగి రవి యాదవ్,స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, చిన్న, రవీందర్ రెడ్డి, పవన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు కుంతి కృష్ణ బోదసు లక్ష్మీనారాయణ,చిగుల్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పీరు నాయక్, జబ్బార్, వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్**

**కొత్తగూడ, విశాలభారతి:**



అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13.50 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవనాన్ని మంత్రి సీతక్క శంకుస్థాపనను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి భవనం కోసం మంత్రి సీతక్క అహర్నిశలు కృషి చేశారని ఉన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సాంక్షన్ అయినట్టుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆధారాలు ఉంటే చూపించాలని అన్నారు. ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాంక్షన్ చేయించడం జరిగిందని తమ దగ్గర అన్ని ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు.స్థలం కేటాయింపు విషయంలో ఉమ్మడి కొత్తగూడ గ్రామ పెద్దలు,స్థానిక ప్రజల తీర్మానం మేరకే అంగడి ప్రాంగణం వద్ద నిర్మించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కావాలనే కొందరు కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో 30 పడకల ఆసుపత్రి సాంక్షన్ చేయించి ఉంటే ఆధారాలు చూపించాలని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి కావాలని కక్షపూరిత రాజకీయంతో ప్రజల్ని మభ్య పెడుతూ అభివృద్ధికి అడ్డు పడటం సబబు కాదని అన్నారు. గ్రామాల అభివృద్ధి ఇప్పటికే 20 కోట్ల తో రోడ్డు పోయడం జరిగింది. 18 కోట్ల తో మరిన్ని రోడ్లు మంజూరు చేసేవిధంగా మంత్రి సీతక్క కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లోతెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్,బిట్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు,మండల అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్,మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్,గ్రామ పెద్దలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
శుక్రవారం
24 అక్టోబర్ 2025
CINEMA

# పేరు మార్చుకున్న హన్సిక.. ఇప్పుడైనా కలిసొచ్చేనా



హీరోయిన్ హన్సికా మొత్వాని కి కష్టాలు వెంటాడుతున్నాయి. దీంతో తన పేరును సంఖ్యా శాస్త్రం ప్రకారం మార్చుకున్నారు. అంటే తన పేరులోని ఆంగ్ల అక్షరాల్లో అదనంగా మరో 'ఎన్' చేర్చుకున్నారు. ఒకపుడు కోలీవుడ్ లో చిన్న ఖుష్బూగా అభిమానులు పిలుచుకునే హన్సికాకు గత కొన్నేళ్ళుగా బ్యాడ్ టైమ్ కొనసాగుతోంది.ఆమె నటించిన పలు తమిళ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఆమెకు కోలీవుడ్ లో అవకాశాలు సన్నగిల్లాయి. అదే సమయంలో తన స్నేహితుడిని వివాహం చేసుకుని చివరకు విడాకులు కూడా తీసుకున్నారు. దీనికితోడు కుటుంబ సమస్యలు కూడా చుట్టుముట్టాయి.ఈ నేపథ్యంలో జ్యోతిష్యం , దైవచింతన, పరిహారపూజలపై అధిక శ్రద్ధ చూపిస్తున్నారు. అలాగే, తన పేరులో సంఖ్యా శాస్త్రం ప్రకారం అదనంగా మరో 'ఎన్' చేర్చారు. తద్వారా తన కష్టాలు తీరి తలరాత (ఫేట్) మారుతుందని ఆమె బలంగా నమ్ముతున్నారు. కాగా, ఆమె తన పేరు మార్చుకోవడం ఇది రెండోసారి. గతంలో హన్సికా అనే పేరుతో నటించిన ఆమె ఆ తర్వాత హన్సికా మొత్వానీగా మార్చుకున్నారు. ఇపుడు హన్సికా ఆంగ్ల అక్షరాల్లో అదనంగా 'ఎన్' అనే అక్షరాన్ని చేర్చుకున్నారు.

# మా ఇంటి బంగారం షురూ..!



ఇటీవలే డైరెక్టర్ రాజ్‌నిడిమోరుతో దీపావళి వేడుకల్లో మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత. ఈ ఇద్దరూ కలిసి సెల్రేషన్స్‌లో పాల్గొనడంతో డేటింగ్ రూమర్స్‌పై మరింత హైప్ క్రియేట్ అవుతుంది. సమంత తన నెక్ట్స్ సినిమాపై ఫోకస్ పెట్టింది. సామ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ మా ఇంటి బంగారం. ఈ మూవీ అక్టోబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుందని సోషల్ మీడియా ద్వారా ప్రకటించిందని తెలిసిందే.ముందుగా షేర్ చేసిన అప్‌డేట్ ప్రకారం హైదరాబాద్‌లో బుధవారం సినిమా షూటింగ్ మొదలైంది. ఈ చిత్రానికి నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత లీడ్ రోల్‌లో హోం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను నందినీరెడ్డి టీం వెల్లడించనుంది.ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్‌లో గృహిణిగా చేతిలో గన్ పట్టుకున్న లుక్‌లో కనిపిస్తున్న సామ్.. మరి మా ఇంటి బంగారంలో ఎలాంటి రోల్‌లో కనిపించబోతుందన్నది ఆసక్తి నెలకొంది. సమంత ఇప్పటికే నిర్మాతగా శుభం సినిమా తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఇందులో కామియో రోల్ కూడా చేసింది సమంత.

# కొత్త లుక్‌తో హెబ్బా

కుమారి 21ఎఫ్ సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించింది హెబ్బాపటేల్. ఈ మూవీ తర్వాత ఓదెల రైల్వే స్టేషన్, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రాలతో మంచి హిట్స్ అందుకుంది. ఈ భామ నటిస్తోన్న ప్రాజెక్ట్ మారియో. 'ఏ టర్బో చార్జ్‌డ్ ర్యాంప్ రైడ్' ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో అనిరుధ్ హీరోగా నటిస్తున్నాడు. కళ్యాణ్ జీ గోగణ డైరెక్షన్‌లో వస్తో్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.కాగా ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. మారియో చిత్రాన్ని వచ్చే నెలలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రెడీ అవుతోంది హెబ్బా పటేల్ టీం. మారియో కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి సాయి కార్తీక్, రాకేందు మౌళి సంగీతాన్ని అందిస్తున్నారు. రాకేందు మౌళి పాటలు, మాటలు కూడా సమకూరుస్తున్నారు.యాక్షన్ ప్యాక్‌డ్ స్టైలిష్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ ప్రొడక్షన్స్, రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హీరోహీరోయిన్ల మధ్య ఉన్న కెమిస్ట్రీకి అద్దం పట్టేలా ఈ పోస్టర్ డిజైన్ చేశారు. రెడ్ డ్రెస్‌లో హెబ్బా పటేల్, రైఫిల్ పట్టుకొని అనిరుధ్ హై ఓల్టేజ్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై హైప్ పెంచేస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్‌గా పక్కా వినోదాన్ని అందించేలా సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.



# హ్యాట్రిక్ హిట్‌తో అల్లాడించిన ప్రదీప్



మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన తాజా చిత్రం "డ్యూడ్" పండుగ సీజన్ పూర్తయిన తర్వాత కూడా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. లవ్, కామెడీ ప్రధాన అంశాలతో రూపొందిన ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించగా కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సాలిడ్ విజయాన్ని అందుకుంది. దాంతో ఈ దీపావళి సీజన్‌లో ఈ మైలురాయిని చేరిన మొదటి సినిమాగా డ్యూడ్" నిలిచింది. "లవ్ టుడే", "డ్రాగన్" తర్వాత ఇది ప్రదీప్ రంగనాథన్ కెరీర్‌లో వరుసగా మూడవ 100 కోట్ల సినిమాగా నిలిచింది. మిడ్‌రేంజ్ హీరోకి ఈ స్థాయి వసూళ్లు సాధించడం గొప్ప విషయమే. మూడు సార్లు 100 కోట్ల క్లబ్‌లో చేరడం ప్రదీప్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. "డ్యూడ్" ఆయనను కోలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న స్టార్‌గా మరోసారి నిరూపించింది. ఈ చిత్రంలో నేహా శెట్టి, శరత్‌కుమార్, రోహిణి, హృదు హరూన్, సత్య ముఖ్య పాత్రల్లో నటించగా సంగీతాన్ని సాయి అభ్యంకర్ అందించారు.



# ప్రభాస్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి 'ఫౌజీ' ఒకటి. హను రాఘవపూడిడైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ప్రభాస్‌కు జోడీగా నటిస్తోంది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఫౌజీ ఫస్ట్ లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది.శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాలో నటిస్తున్నట్టు షేర్ చేసింది చైత్ర జే అచర్. సప్త సాగరదాచె ఎల్లో, 3 బీహెచ్‌కే సినిమాల్లో నటించింది. హనురాఘవపూడి అద్భుతమైన క్రియేషన్ ఫౌజీ అని చెప్పింది చైత్ర జే అచర్. ఈ బ్యూటీ సర్‌ప్రైజ్ అప్‌డేట్ షేర్ చేసి ప్రభాస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

# మరోసారి తల్లి కాబోతున్న ఉపాసన..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి, అపోలో ఫౌండేషన్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మరోసారి తల్లి కాబోతుంది. ఈ విషయాన్ని మెగా కోడలు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇటీవల తమ నివాసంలో జరిగిన దీపావళి వేడుకలకు సంబంధించిన వీడియోను పంచుకున్న ఉపాసన తాజాగా తాను తల్లి కాబోతున్నట్లు హింట్ వదిలింది. ఈ సందర్భంగా ఉపాసన సీమంతం వేడుకలు జరిగినట్లు సమాచారం. ఈ వేడుకలో మెగా కుటుంబ సభ్యులతో పాటు ఉపాసన కుటుంబ సభ్యులు, టాలీవుడ్ ప్రముఖ నటులు, పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తదితరులు హాజరయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.